# కొంత మొత్తం సామాజిక సేవలకు



సాక్షి,బెంగళూరు: హోటల్స్ రంగంలోని టాల్లెజీ ఫుడ్ సంస్థ స్థానిక వైట్‌ఫీల్డ్‌లో కోల్డ్‌స్టోన్, గలిటోస్ పేరుతో రెండు విభిన్న రెస్టోరెంట్‌లను శనివారం లాంఛనంగా ప్రారంభించింది. ఇందులో స్థానిక రుచులతో పాటు వివిధ దేశాలకు చెందిన శాఖాహార, మాంసాహార పదార్థాలను విభిన్న రకాల ఐస్‌క్రీంలను అందుబాటులో ఉంటాయని సంస్థ సీఈఓ సఫీనా యూసఫ్ ఆలీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెస్టోరెంట్‌కు వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి చివరి కోరిక తీర్చడానికి కృషి చేస్తున్న 'మేక్ ఏ విష్'కు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.